# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

మంగళవారం | 13 ఆగస్టు 2024 | పేజీలు 8


హైకోర్టు ఉత్తర్వులు ధిక్కరించి పనులు చేపడుతున్న బిల్డర్..



# హైకోర్టు చెప్పినా..! ఆగని పనులు..!

**కుడికుంట లేక్ఐడి నెం.2834 చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్‌లో యధేచ్ఛగా నిర్మాణాలు..**





-2లో

- అధికారులకు సవాల్ విసురుతూ నిర్మాణ పనులు.. అలసత్వం పదర్శిస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్..!
- దుండిగల్ గండిమైసమ్మ మండలం డి.పోచంపల్లి లేక్ఐడి నెం.2834 చెరువులో ఈ తతంగం..
- చూసీచూడనట్టు వ్యవహరిస్యున్న రెవెన్యూ..! పట్టించుకోని నీటిపారుదల శాఖ..!
- చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణం అంటూ తహశీల్దార్ నివేదికతో కమిషనర్‌కి లేఖ..
- అనుమతులు రద్దు చేసిన దుండిగల్ మున్సిపల్ కమిషనర్..అయినా పనుల కొనసాగింపు..

**మాధవ్ పత్తి..**
**మేడ్చల్ జిల్లా బ్యూరో,**
**పెన్ పవర్, ఆగష్టు 12:**

తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అధికారుల చర్యలు ఉండకూడదు..! అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వులను చూపిస్తూ, సదరు బిల్డర్ ఎటువంటి నిర్మాణం చేపట్టకూడదని ఆదేశాలు కూడా హైకోర్టు ఆర్డర్‌లో ఉన్న విషయాన్ని రెవెన్యూ, ఇరిగేషన్ విస్మరిస్తుంది.. హైకోర్టును ధిక్కరించి అక్రమ నిర్మాణ దారుల అత్యుత్సాహం ప్రదర్శిస్తుంటే,సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు..! కుడికుంట చెరువులో బిల్డర్ అల్లు రామనర్సయ్య యధేచ్ఛగా నిర్మాణ పనులు చేపడుతున్న వైనం.. మరోవైపు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, మూడు శాఖల అధికారులకు సవాల్ విసురుతూ..!చేరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లోనే అక్రమ నిర్మాణ పనులు యధేచ్ఛగా చేపట్టడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. రెవెన్యూ నివేదికలో ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో అపార్ట్‌మెంట్ నిర్మాణంగా (2023-5-26)న పేర్కొంటూ నాటి తహశీల్దార్ లేఖ.. 2023-11-3న మున్సిపల్ కమిషనర్ అనుమతులు రద్దు చేసినా పనులు యధాతథం.. 2023 డిసెంబర్ 12, 13న మరో తహశీల్దార్ కూల్చివేతలు.. ప్రస్తుత తహశీల్దార్ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో, రెవెన్యూ ఉన్నతాధికారులు తేల్చాలి..

2023 మే 26న దుండిగల్ తహశీల్దార్ పర్మిషన్ క్యానలేషన్‌కి మున్సిపల్ కమిషనర్‌కి రాసిన లేఖ..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

| From | To, |
|---|---|
| P.Padma Priya, Tahsildar, Gandimaisamma Dundigal Tahsil, | The Commissioner, Dundigal Municipality |

Lr. No. B/30/2023, Dated: 26.05.2023.

Sir,

# హైడ్రా కమిషనర్... రంగనాథ్ ప్రెస్‌మీట్

- చెరువుల కబ్జాలు అంటేనే.. భయపడే విధంగా చర్యలు..
- పత్రికా సమావేశంలో పలు కీలక హెచ్చరికలు జారీ చేసిన హైడ్రా కమిషనర్..
- దశలవారీగా హైడ్రా పనిచేస్తుందని, మొదటి దశలో ఆక్రమణలను అడ్డుకుంటాం..
- రెండో దశలో ఆక్రమణతో నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ..
- మూడో దశలో చెరువులు పూడిక తీసి వాన నీటిని మళ్లించి పునరుజ్జీవం కల్పిస్తాం..



హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 12:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచన, మంత్రివర్గంలో చర్చించి తీసుకున్న "ఆపరేషన్ హైడ్రా" కు విశేష స్పందన లభిస్తుంది.. హైదరాబాద్ మహానగరంలో చెరువుల ఆక్రమణలపై ప్రజల నుంచి వందల సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ రంగనాథ్ సోమవారం పత్రికా సమావేశంలో తెలిపారు.. ఆయన మీడియాతో మాట్లాడుతూ దశలవారీగా హైడ్రా పనిచేస్తుందని చెప్పారు. మొదటి దశలో ఆక్రమణలను అడ్డుకుంటామన్న

-4లో

# దక్షిణ కొరియా పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ పెన్ పవర్:సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు సోమవారం దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ టూర్లో భాగంగా పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. LG కంపెనీలో భాగమైన LS కంపెనీ ప్రతినిధులతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ ఇండస్ట్రీస్ మినిస్టర్ శ్రీధర్ బాబు పలు అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఎలక్ట్రికల్ కేబుల్స్,గ్యాస్, ఎనర్జీ బ్యాటరీల

-2లో




# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ


- ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి...
- వినతులపై చేపట్టిన చర్యలను ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలి...
- సిబ్బందికి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు

-3లో



విజయేందర్ రెడ్డి.. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ..

# హైకోర్టు చెప్పినా..! ఆగని పనులు..!


OFFICE OF THE DUNDIGAL Municipality/Municipal Corporation TS-bPASS

Medchal-Malkajgiri DISTRICT

TS-bPASS - Site Inspection Report

**Proposal Details**

**Proposal No.** : 000337/BP/DTCP/3144/0002/2023 (New) **Inspected on** : 03 November, 2023
**Owner Name** : Sri ALLU RAMANARASAIAH
**LTP Name** : K.MOUNIKA
**Prop. Address** : PLOT NO.71,VIVEKANANDA NAGAR COLONY,KUKATPALLY,HYDERABAD

**Inspection CheckList**

| # | Description | As On Plan | As On Site | Observation | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | Whether approach road existing at site | Yes | Yes | Approval | |
| 2 | Whether sewerage system is available in the surroundings? | | Yes | Approval | |
| 3 | Site enclosed with | | NIL | Approval | |
| **4** | **Site Surrounded by (physical features)** | | | | |
| 5 | EAST | | Open to Sky | Approval | |
| 6 | SOUTH | | Others Compound Wall | Approval | |
| 7 | WEST | | 30' Width Road | Approval | |
| 8 | NORTH | | Open to Sky | Approval | |
| 9 | Site terrain | | Plain Land | Approval | |
| 10 | Does Plot boundreis in the document tally with that of Site | | Yes | Approval | |
| 11 | Whether the site is affected by/ in the vicinity of | | Water bodies | Approval | |
| 12 | Whether the Site is vacant | | No | Approval | |
| 13 | Width of approach road in Mt. | 0 | 9 | Approval | |
| 14 | Nature of approach road | | Kutchha | Approval | |
| 15 | Whether approach road connected with an existing public road | Yes | Yes | Approval | |
| 16 | Whether Complete Infrastructure is provided by the plot owner | | Yes | Approval | |

**Inspection Recommendation**


Suggested Rejection

**Inspection Remarks**

The proposals are re-examined and as you had obtained the permission by misrepresentation of material fact under Survey No. 249, situated at Dommara Pochampally Village consisting of Stilt + five upper floors Vide Permit No. 0002/BP/3144/2023 in file No. 000337/BP/DTCP/3144/0002/2023, dated 07-02-2023 under TS-bPASS in favour of Sri Allu Ramanarasaiah. The permission accorded is hereby revoked basing on the report submitted by Tahsildar, Dundigal-Gandimysamma Mandal, and as the site under reference is falling under FTL and buffer zone of Kudikunta Cheruvu and you are hereby directed to stop the work immediately.

**Inspection Photographs**

మున్సిపల్ కమిషనర్ అనుమతులు రద్దు చేసినది..



Attached On: 03 November, 2023

East

Yours Faithfully

Name : Site Inspection DUNDIGAL
Date: 11/03/2023 2:35:59 PM
Designation : Site Inspection

Site Inspection Officer
DUNDIGAL Municipality/Municipal Corporation


ORDER:

Learned Government Pleader for Irrigation and Command Area Development has placed before this Court written instructions under the signature of Executive Engineer, Irrigation Division No.1, dt.16.12.2023.

By the aforesaid written instructions, it is stated that originally an extent of Acres 22.350 guntas was notified as Buffer/FTL of survey No.249 of Kudikunta Lake on 06.03.2014. It is further stated that Kudikunta lake is a notified lake with Lake ID.No.2834.

Learned Government Pleader further submits that subsequent to the issuance of preliminary notification notifying the FTL/Buffer zone to be an extent of Acres. 22.350 guntas, the authorities have found that the buffer/FTL area to be Acres 27.123 sq. yards after considering the Shikam area (tank area) as per revenue records and appending the same to the FTL area as per policy decision *vide* minutes of the 16th LPC meeting held on 27.09.2017 by the HMDA authorities; and that the authorities made a request to the HMDA to notify the aforesaid larger area by issuing a notification.

Learned Government Pleader further submits that since the extent of land to be covered by FTL is more than 25 acres, the FTL/Buffer zone would be 30 meters of the tank as per final FTL map.

Learned Government Pleader further submits that since the petitioners' land/plot was previously considered as situated after 9 meters Buffer Zone of Kudikunta lake, considering the extent of FTL as Acres 22.250 guntas, the authorities have addressed a letter to the Tahsildar, Gandimaisamma to issue notices to the concerned.

Learned Government Pleader, however, on being queried by this Court as to the basis for the authorities to increase the FTL area from the one considered under the preliminary notification, since the aforesaid written instructions furnished to this Court does not indicate any reasons therefor, seeks time to get further instructions in the matter.

Having regard to the submissions made as above, this Court is of the view that the respondents-authorities are to be directed to file a detailed counter in the matter explaining the aforesaid issue.

Till then, respondents No.3 and 4-authorities are directed not to take any precipitative action with regard to the construction already made by the petitioner.

It is also made clear that the petitioner shall not undertake any further construction under the guise of the present order restraining the respondents from taking any action with regard to the construction already made by the petitioner.

List after four (04) weeks.

SD/- K. SREERAMA MURTHY
ASSISTANT REGISTRAR

//TRUE COPY//

SECTION OFFICER

To,
1. The Principal Secretary, Municipal Administration and Urban Development Department, State of Telangana Hyderabad.
2. The Regional Joint Director, Hyderabad Region, Municipal Administration Hyderaabad.
3. The Commissioner, Dundigal Municipality, Medchal Malkajigiri District.
4. The Tahasildar, Dundigal Gandimysamma Mandal Medchal Malkajigiri District.
5. The Chief Engineer, Irrrigation and CAD Department, Hyderabad, Telangana. (1 to 5 by RPAD)
6. One CC to SRI. GUDI MADHUSUDHAN REDDY Advocate [OPUC]
7. Two CCs to GP FOR MCPL ADMN & URBAN DEV ,High Court at Hyderabad. [OUT]
8. Two CCs to GP FOR REVENUE, High Court at Hyderabad. [OUT]
9. Two CCs to GP FOR I & CAD, High Court at Hyderabad. [OUT]
10. One spare copy

హైకోర్టు ఆర్డర్‌లో యధాస్థితిని కొనసాగించాలని స్పష్టంగా ఉన్నది..

## హైకోర్టును ధిక్కరించి నిర్మాణ పనులు..

చెరువుల కబ్జాలకు సంబంధిత అధికారులు ఏమేరకు సహకరిస్తున్నారో గమనించాలి.. ఈ విషయంలో నీటిపారుదల శాఖ అధికారులు ఉత్సవ విగ్రహాంలా వ్యవహరిస్తున్నారు.. గత డిసెంబర్ 12, 13న పాక్షిక చర్యల అనంతరం.. బిల్డర్ అల్లు రామనర్సయ్య 2024 జనవరి 2న హైకోర్టు నుండి, అధికారులు చర్యలు చేపట్టకుండా ఆర్డర్ తెచ్చుకున్నాడు.. అయితే ఆర్డర్ తెచ్చుకున్న సదరు నిర్మాణదారుడే హైకోర్టును ధిక్కరించి నిర్మాణ పనులు చేపడుతుంటే.. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పత్రికల్లో వార్తలు వచ్చినా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం..ఉన్న నిర్మాణంపై అధికారులు చర్యలు తీసుకోకుండా హైకోర్టు ఆర్డర్ తీసుకున్న బిల్డర్ రామనర్సయ్య.. అదే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పాటించక పోవడం గమనార్హం.. మరోవైపు ఆర్డర్ ఉందికదా అనే ధీమాతో బిల్డర్ పనులు చేపట్ట కూడదని బిల్డర్‌కి హైకోర్టు సూచించింది.. అయినప్పటికీ యధేచ్ఛగా పనులు చేపడుతున్నారని రెవెన్యూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం..


కుడికుంట చెరువులో అక్రమ నిర్మాణం..

- మొదటి పేజీ తరువాయి

ఓవైపు చెరువుల ఆక్రమణలపై "హైడ్రా" కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్ తీవ్రమైన హెచ్చరికలు జారీ చేస్తుంటే..! చెరువుల్లో అక్రమ నిర్మాణదారులు బరితెగించి వ్యవహరిస్తున్నారు.. మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలంలో చెరువుల కబ్జాలపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.. హైకోర్టును ధిక్కరించి నిర్మాణ పనులు చేపడుతుంటే..! సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సహకరించే ధోరణితో చర్యలకు దూరంగా ఉండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.. దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామ సర్వే నెంబర్ 249 కుడికుంట లేక్ఐడి నెం.2834 చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ ఆక్రమణతో పాటు నాలాపై నిర్మాణం ఉన్నట్లు, గతంలో దుండిగల్ తహశీల్దార్ నివేదికలో పేర్కొన్నది తెలిసిందే..! నిర్మాణం అనుమతులు రద్దు చేయడానికి, 26 మే 2023న అప్పటి తహశీల్దార్, దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కి లేఖ రాశారు.. దీంతో కమిషనర్ నవంబర్ 3న కుడికుంట చెరువులో అల్లు రామనర్సయ్యకు ఇచ్చిన నిర్మాణ అనుమతులు రద్దు చేశారు..

# దక్షిణ కొరియా పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు

- మొదటి పేజీ తరువాయి

తయారీ కోసం పెట్టుబడులు పెట్టేందుకు LS కంపెనీని సీఎం రేవంత్ స్వాగతించారు. త్వరలోనే LS బృందం రాష్ట్రాన్ని సందర్శించనుందన్నారు. కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్ టైల్ ఇండస్ట్రీ నిర్వహించిన బిజినెస్ రౌండ్ టేబుల్ లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. కొరియన్ టెక్స్ టైల్స్ కంపెనీలను వరంగల్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించారు. టెక్స్ టైల్ రంగానికి అన్ని విధాలా వరంగల్ అనుగుణంగా ఉంటుందని వివరించారు సీఎం రేవంత్.

# బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు అమానుషం ..చైర్మన్ చంద్రారెడ్డి




**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్ ఆగస్టు 12** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు అమానుషమని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బంగ్లాదేశ్ లో నెలకొన్న హింసాత్మక పరిస్థితుల్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ నాగారం మున్సిపాలిటీ లో చైర్మన్ చంద్రారెడ్డి, బిజెపి ఆధ్వర్యంలో సోమవారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తా నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మరణకాండ అమానుష దాడులను ఆపాలని, బంగ్లాదేశ్ లో హిందువులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు, యువ నాయకులు కౌకుట్ల రాహుల్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



విజయేందర్ రెడ్డి.. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ..

- ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి...
- వినతులపై చేపట్టిన చర్యలను ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలి...
- సిబ్బందికి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు



ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 12:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలోసోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 73 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మరియు జిల్లా రెవిన్యూ అధికారి జె ఎల్ బి హరిప్రియకి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని



ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 12** మతిస్థిమితం సరిగా లేని మహిళ ఇంటినుంచి వెళ్ళిపోయిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. సీఐ వెంకటయ్య తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం.. నాగారం మున్సిపాలిటీలోని మల్లికార్జున నగర్లో ఎర్ర అంజిలమ్మ (55) కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటుంది. కాగా ఈ నెల 10న అంజిలమ్మ (55) రాత్రి 11 గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్ళింది. ఇంటి నుంచి బయటకు వెళ్లిన అంజిలమ్మ తిరిగి రాకపోవడంతో చుట్టు ప్రక్కల వారిని, తెలిసిన వారిని ఆరాతీయగా సమాచారం లభించకపోవడంతో కుటుంబసభ్యులు కీసర పోలీస్స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు



**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్, ఆగస్టు 12** దమ్మాయిగూడ మున్సిపల్ నూతన కమిషనర్ ఎ. నాగమణి ను దమ్మాయిగూడ కాంగ్రెస్ నేతలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దమ్మాయిగూడ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు కోరామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : చైర్మన్ చంద్రారెడ్డి



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 12:** సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లి డబుల్ బెడ్ రూమ్ బ్లాక్‌లలో ఎక్కడి చెత్త అక్కడ వేయడంతో చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన చైర్మన్ చర్లపల్లి డబుల్ బెడ్ రూమ్ బ్లాక్ లలో పరిసర ప్రాంతాలను పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే రెండు చెత్త సేకరణ ఆటోలు సమకూర్చి చెత్తను తొలగించాలని ఆదేశించారు. అలాగే కరెంటు సమస్యలు కూడా ఏఈతో మాట్లాడారు. ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని చైర్మన్ చంద్రారెడ్డి అన్నారు. కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద అంబర్ పేటలో బోనాలు

**ఎల్బీ నగర్, పెన్ పవర్ ఆగస్టు 12:** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ లక్ష్మారెడ్డి పాలెం కాలనీలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవాలు మరియు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. , ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు స్థానిక కౌన్సిలర్ కృష్ణారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసంలో మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారికి మొక్కు సమర్పించినట్లు ఎంపీ చామల కిరణ్ రెడ్డి తెలిపారు..

## స్కూలు వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

**రంగారెడ్డి, పెన్ పవర్ ఆగస్టు 12:** శంషాబాద్ ఆర్.జి ఐ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాతం రాయిలో రోడ్డు ప్రమాదం జరిగిందిజ రోడ్డు దాటుతున్న వ్యక్తిని మెలుహా స్కూల్ బస్సు ఢీకొట్టింది. దాంతోవ్యక్తి ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు.మృతుడి వివరాలు తెలియరాలేదు. విద్యార్థులను స్కూలుకు తీసుకురావడానికి శంషాబాద్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. అజిత్ నగర్ లోని మెలుహా స్కూల్ బస్ గా గుర్తించారు.

## బాలుడు మృతి?

## ఆసుపత్రి ముందు నిరసన

**రంగారెడ్డి, పెన్ పవర్ ఆగస్టు 12:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రం లోని రవి కృష్ణ చిల్డ్రన్ హాస్పటల్ లో 8 నెలల బాలుడు(ప్రజ్వల్) మృతి.వైద్యుల నిర్లక్ష్యం తోనే బాలుడు మృతి చెందడంటూ ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు బంధువులు నిరసనకు దిగారు.

## మద్యం మత్తులో ఎస్సై కార్ డ్రైవింగ్....

## పంట పొలాల్లోకి దూసుకెళ్లిన కారు




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ఖమ్మం ఆగస్టు 12:** మద్యం మత్తులో ఓ ఎస్సై కార్ డ్రైవింగ్ చేస్తూ అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లిన సంఘటన ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం ఎస్సైగా పనిచేస్తున్న విజయ్ కుమార్ రాత్రి స్నేహితులతో కలిసి మహబూబాబాద్ వైపు నుంచి ఖమ్మం వైపుకు వస్తున్నారు. మద్యం సేవించి కార్ డ్రైవింగ్ చేస్తున్న ఎస్సై మార్గమధ్యలోని ములకలపల్లి వద్ద ఓ ఆటో ను ఢీ కొట్టి ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం వద్ద కార్ అదుపుతప్పి పంట పొలంలోకి పల్టీ కొట్టింది ఈ ఘటనలో ఎస్సై నుదుటి భాగాన బలమైన గాయమైనట్లు తెలిసింది.కారులో ఉన్న తోటి స్నేహితులు సహాయంతో చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# హైడ్రా కమిషనర్.. రంగనాథ్ ప్రెస్‌మీట్..



- మొదటి పేజీ తరువాయి

కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్..! రెండో దశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు తీసుకుంటామని, అనుమతుల నిరాకరణ ఉంటుందని తెలిపారు. మూడో దశలో భూగర్భజలాలు పెంపొందించే దిశగా.. చెరువులు పూడిక తీసి వాన నీటిని మళ్లించి పునరుజ్జీవం కల్పిస్తామన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు కలిపి 400కు పైగా ఉన్నాయన్నారు. ఎన్ఆర్ఎస్సీ నివేదిక ప్రకారం 44 ఏళ్లలో భారీగా చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. కొన్ని చెరువులు 60 శాతం, మరికొన్ని చెరువులు 80 శాతం ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. చెరువుల పరిధిలోని ఆక్రమణలను గుర్తిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.. చెరువుల కబ్జాలను అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. త్వరలో హైడ్రాకు ప్రభుత్వం పెద్దఎత్తున సిబ్బందిని సమకూరుస్తుందని వివరించారు..

### హైడ్రాకు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు..

"హైడ్రాకు త్వరలోనే ఒక ప్రత్యేక పోలీసు స్టేషన్ ఏర్పాటవుతుందని.. 2,500 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో హైడ్రా పరిధి ఉందని. గొలుసుకట్టు చెరువులన్నీ పునరుద్ధరిస్తామని అన్నారు.. చెరువులకు వెళ్ళే కట్టుకాలువలు నాలాలు పూడుకుపోయాయని. అవకాశవాదం వల్ల గొలుసుకట్టు చెరువులన్నీ మాయం అవుతున్నాయని అన్నారు.. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయవద్దు. చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమథనం చేస్తాం. పార్కు స్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను ప్రోత్సాహిస్తామని హైడ్రా కమిషనర్ స్పష్టతను ఇచ్చారు... బఫర్ జోన్‌లో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టాలంటేనే భయపడే స్థితికి తెస్తామని రంగనాథ్ ఐపీఎస్ తెలిపారు..

# ఐదేళ్ల కనిష్ఠానికి దిగొచ్చిన రిటైల్ ద్రవ్యోల్బణం

**జులైలో 3.54 శాతంగా నమోదు**

**ఆహార పదార్థాల రేట్లు తగ్గుదలతో తగ్గిన ద్రవ్యోల్బణం**

**గణాంకాలు ప్రకటించిన కేంద్రం**



హైదరాబాద్ పెన్ పవర్:దాదాపు ఐదేళ్ల సుదీర్ఘకాలం తర్వాత రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్బీఐ లక్ష్య పరిమితికి దిగువన నమోదయింది. జులై నెలలో వినియోగదారుల ధరల ఆధారిత ద్రవ్యోల్బణం 3.54 శాతానికి తగ్గిందని కేంద్రం వెల్లడించింది. చాలాకాలం తర్వాత ఆర్బీఐ లక్ష్య పరిమితి 4 శాతానికి దిగువకు దిగివచ్చినట్టు తెలిపింది. జులైలో 3.54 శాతంగా నమోదైన రిటైల్ ద్రవ్యోల్బణం అంతక్రితం నెల జూన్ 2024లో 5.08 శాతంగా ఉంది. ఇక గతేడాది జులైలో 7.44 శాతంగా ఉందని ఎన్ఎస్‌వో ప్రస్తావించింది. ఇక, ఆహార పదార్థాల ధరల్లో తగ్గుదల ద్రవ్యోల్బణం దిగిరావడానికి దోహదపడిందని పేర్కొంది. ఆహార ధరల ద్రవ్యోల్బణం జూన్‌లో 8.36 శాతంగా ఉండగా జులైలో 5.42 శాతానికి తగ్గిందని పేర్కొంది. ఈ మేరకు నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (ఎన్ఎస్‌వో) తాజాగా గణాంకాలు విడుదల చేసింది. జూన్‌లో ఆహార పదార్థాల ధరలు మండిపోవడంతో ఆహార ద్రవ్యోల్బణం ఏకంగా 8.36 శాతానికి పెరిగింది. 2023లో ఇదే జూన్ నెలలో 4.63 శాతంతో పోలిస్తే రెట్టింపు అయ్యింది. కాగా 2019 సెప్టెంబరులో చివరిసారిగా రిటైల్ ద్రవ్యోల్బణం 4 శాతం కంటే తక్కువగా నమోదయింది. ఆర్బీఐ లక్ష్య పరిమితి 4 శాతంగా ఉంటుంది. ఇరువైపులా 2 శాతం మార్జిన్‌తో ద్రవ్యోల్బణం కట్టడికి ఆర్బీఐ చర్యలు తీసుకుంటుంది.

# బతుకమ్మ చీరల స్థానంలో బహుమతులు

కరీంనగర్, పెన్ పవర్ ఆగస్టు 12: తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగలు బతుకమ్మ, దసరా, బోనాలు. రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాల ప్రజలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనే పండుగలు ఇవి. అందుకే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఈ పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో బతుకమ్మ కూడా కీలక పాత్ర పోషించింది. కేసీఆర్ తనయ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జాగృతి పేరుతో స్వచ్ఛంద సంస్థను స్థాపించి బతుకమ్మ పండుగను రాష్ట్ర వ్యాప్తం చేసింది. తెలంగాణ ఉద్యమంలోనూ బతుకమ్మలు ఆడుతూ ఆందోళనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. బోనాలు ఎత్తిన రోజులు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ తెలంగాణ వచ్చాక బతుకమ్మ, దసరా, బోనాల పండుగలను అధికారికంగా నిర్వహించడం ప్రారంభించారు. ఇక బతుకమ్మ అంటేనే అమ్మవారు. అమ్మవారి స్వరూపమైన ఆడ పడుచులకు బతుకమ్మ సందర్భంగా చీరలు పంపిణీ చేసే కార్యక్రమానికి కూడా కేసీఆర్ శ్రీకారం చుట్టారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు, అదే సమయంలో బతుకమ్మ పండుగ వేళ.. ధనిక, పేద అని తేడా లేకుండా ఆడపడుచులంతా కొత్త బట్టలు కట్టుకోవాలన్న ఉద్దేశంతో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. రేషన్ కార్డుల్లో పేరు ఉన్న మహిళలందరికీ చీరలు పంపిణీ చేస్తూ వచ్చారు. 2023 బతుకమ్మ పండుగ సందర్భంగా కూడా చీరలు పంపిణీ చేశారు. ఎన్నికల కోడ్ తర్వాత పంపిణీ ఆపేశారు. అయితే ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు. బతుమక్మ చీరల పంపిణీ విషయంలో రేవంత్‌రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.ఏటా

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఉచితంగా అందిస్తున్న చీలర పంపిణీ నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. చీరల తయారీకి ఇప్పటి వరకు ఆర్డర్ ఇవ్వలేదు. దీంతో పంపిణీ లేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బతుకమ్మ చీరల పంపిణీ పెద్ద గోల్‌మాల్ పథకమని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఆరోపించారు. దీంతో బతుకమ్మ చీలర పథకం స్థానంలో మరో స్కీమ్ తీసుకురావాలని రేవంత్‌రెడ్డి ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు ఇప్పటికే నిర్ణయానికి వచ్చింది. అయితే బతుకమ్మ చీరల పంపిణీ నిలిపివేస్తే మహిళా లోకం నుంచి ఏమైనా అభ్యంతరాలు వ్యక్తం అవుతాయా అని చిన్న చిన్న లీకుల ద్వారా అభిప్రాయం తెలుసుకునే పని చేస్తోంది.గత ప్రభుత్వం అందించిన ఈ బతుకమ్మ చీరలు నాసిరకంగా ఉన్నాయని మహిళల్లోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కేసీఆర్ కూతురు కవిత ఈ చీరలే కడుతుందా అని కూడా విమర్శించారు. కొన్ని చోట్ల చీరలను దహనం చేశారు. ఈ నేపథ్యంలో చీరల పంపిణీకి బదులుగా మరో స్కీమ్ పై అధికారులు కసరత్తు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో మహిళలకు ఏమైనా బహుమతులు ఇస్తారా? ఆర్థిక సాయం చేస్తారా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పండగల సమయంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఏమైనా బహుమతులు ఇస్తున్నాయా? నగదు పంపిణీ చేస్తున్నాయా? అనే విషయాలను పరిశీలించి, బతుకమ్మ చీరల పంపిణీ నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాల్లోని మహిళలకు నగదు ఇస్తే ఎలా ఉంటుంది?ఒక్కొక్కరికి ఎంత ఇవ్వాలి? ఆర్థిక సాయం చేస్తే ప్రభుత్వంపై ఎంత భారం పడుతుంది వంటి వివరాలు తెలుసుకుంటున్నట్లు సమాచారం.

# సుహాసినికి టీటీడీపీ పగ్గాలు..



హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 12: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగువారి ఆత్మగౌరవం పేరుతో సీనియర్ ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ క్రమంగా కనుమరుగైంది. పదేళ్ల రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ప్రతిపక్షం అనేదే ఉండకుండా చేసుకున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో టీడీపీతోపాటు కమ్యూనిస్టులను కనుమరుగు చేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన టీడీపీ, కమ్యూనిస్టు ఎమ్మెల్యేలను బీఆర్ఎస్(టీఆర్ఎస్)లో విలీనం చేసుకున్నారు. తర్వాత 2018 ఎన్నికల నాటికి ఆ పార్టీ ఉనికే లేకుండా చేయాలనుకున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీతో కలిసి టీడీపీ మళ్లీ పోటీ చేసింది. కానీ ప్రభావం చూపలేదు. అదే సమయంలో 2019లో ఏపీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయింది. దీంతో టీడీపీ తెలంగాణతో దాదాపు కనుమరుగైంది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు కూడా గులాబీ గూటికి చేశారు. వేళ్లపై లెక్క బెట్టేంత మందే ప్రస్తుతం పార్టీలో మిగిలారు. అయితే ఇప్పుడు ఏపీలో టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడంతో టీటీడీపీ నేతలు కూడా మళ్లీ యాక్టివ్ అవుతున్నారు. దీంతో.. తెలంగాణలోనూ పార్టీని బలోపేతం చేయడంపై ఏపీ సీఎం చంద్రబాబు దృష్టి సారించారుతెలంగాణలో తెలుగు దేశం పార్టీకి అధ్యక్షులు అచ్చిరావడం లేదు. అధ్యక్ష బాధ్యతలు అప్పగించగానే.. కొన్ని రోజులు పనిచేసి తర్వాత అధికార బీఆర్ఎస్‌లో చేరిపోయారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎల్.రమణ, కాసాని జ్ఞానేశ్వర్ తదితరులు టీడీపీ అధ్యక్షులయ్యాక పార్టీని వీడారు. ప్రస్తుతం ఏపీలో పార్టీ పుంజుకున్న నేపథ్యంలో తెలంగాణలోనూ పార్టీని మళ్లీ ట్రాక్‌లోకి తెచ్చేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే.. పార్టీకి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవటం.. వచ్చే స్థానిక సంస్థల్లో పోటీ చేయటం, రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు అంశాలపై.. దృష్టిపెట్టారు. ఈ క్రమంలో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో నేతలకు కీలక సూచనలు చేశారు.ఏపీ ఎన్నికల తర్వాత సీఎం హోదాలో తెలంగాణకు వచ్చిన చంద్రబాబుకు.. ఘన స్వాగతం లభించింది. బేగంపేట విమానాశ్రయం నుంచి తన నివాసం వరకు బైక్ ర్యాలీతో తెలుగు తమ్ముళ్లు స్వాగతం పలికారు. గతంలో టీడీపీలో పని చేసి.. ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న కాంగ్రెస్ నేతలు కూడా ఆయనను వ్యక్తిగతంగా వెళ్లి కలవటం గమనార్హం. దీంతో తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఇదే అనువైన సమయంగా చంద్రబాబు భావిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు పావులు కదుపుతున్నారు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా సభ్యత్వ నమోదు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ, బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ కమిటీలు వేయడంపై నేతలకు సమావేశంలో చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.ఇదిలా ఉంటే.. త్వరలో రాష్ట్రంలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల బరిలో టీడీపీ అభ్యర్థులను నిలపాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ క్రమంలో ముందుగా పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే.. కొత్త అధ్యక్షున్ని ఎంపిక చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే.. టీటీడీపీ అధ్యక్షుడి బరిలో సీనియర్ నేతలు అరవింద్ కుమార్‌గౌడ్, బక్కని నరసింహులు, సామా భూపాల్‌రెడ్డి, నందమూరి సుహాసిని, కాట్రగడ్డ ప్రసూన ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే తెలంగాణ పార్టీ పగ్గాలను తన కోడలికే ఇస్తారని సోషల్ మీడియాలో చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. బాబు అరెస్టయిన సమయంలో ఏపీలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన ఆయన కోడలు నారా బ్రాహ్మణికే తెలంగాణ పార్టీ పగ్గాలు అప్పజెబుతారని తెగ ప్రచారం జరిగింది. అయితే.. నిజానికి అధ్యక్ష బరిలో ఉన్నది.. బాబుకు కోడలి వరస అయ్యే నందమూరి సుహాసినికి పార్టీ అధ్యక్షురాలి బాధ్యతలు అప్పజెప్పే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## ఫోన్ మాట్లాడుతూ.. హీటర్ సంకలో పెట్టుకొని..విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ఖమ్మం ఆగస్టు 12: విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన రాత్రి ఖమ్మం నగరంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ఖమ్మం నగరం ప్రకారం నగరంలోని కాల్వొడ్డు హనుమాన్ గుడి సమీపంలో నివసించే దోనేపూడి మహేష్ బాబు (40) కొబ్బరికాయల వ్యాపారం చేస్తుంటాడు. తన పెంపుడు కుక్కకు స్నానం చేయించాలని నీటిని వేడిచేసేందుకు హీటర్ను పెట్టి ఫోన్ రావటంతో ఫోన్ మాట్లాడుతూ హీటర్ను నీటిలో బదులు సంకలో పెట్టుకున్నాడు. దీంతో తీవ్ర విద్యుత్ ఘాతానికి గురై అతను అక్కడే పడిపోయాడు.గమనించిన తన కుమార్తె కేకలు వేయటంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు స్విచాఫ్చేసి మహేష్ బాబును ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించిఅప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించటంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీలో భద్రపరిచారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనపై కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు.

## దున్నపోతుల గండి ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి ఉత్తమ్

నల్లగొండ పెన్ పవర్ ఆగస్టు 12: అడవిదేవుల పల్లి మండలం దున్న పోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మంత్రి ఉత్తమ్ పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా మిర్యాలగూడ ప్రజలతో నాకు అనుబంధం ఉంది ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సేవ చేశాం. ఎంతో కాలంగా లిఫ్టు లు పెండింగ్ ఉన్నాయి. సాగర్ నిండటం శుభ పరిణామం, రెండు పంటలకు నీటికి కొదవ లేదు. సాగర్ పరిధిలో పెండింగ్ కాల్వల పనులకు వెంటనే నిధులు కేటాయించి, నూటికి నూరు శాతం పూర్తి చేస్తాం. 490 కొట్ల నిధులు వెంటనే విడుదల చేస్తాం. వచ్చే స్వాతంత్ర దినోత్సవం నాటికి 5 లిఫ్ట్ ల పనులు పూర్తి చేయాలి. ప్రభుత్వము నుండి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూసుకుంటాం. అధికారులు చిత్త శుద్ధి తొ పనిచేయాలని అన్నారు.

## సాగర్ కు పర్యాటకులు..ట్రాఫిక్ జామ్



నల్గొండ పెన్ పవర్ ఆగస్టు 12: నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు పర్యాటకుల అధిక సంఖ్యలో రావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు వరుసగా రెండు రోజులు సెలవు దినాలు కావడంతో ఈరోజు సాగర్ ను చూసేందుకు వేలాది మంది పర్యాటకులు మోటార్ వెహికల్ లో కార్లలో తరలివచ్చారు దీంతో ఎక్కడికి అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది సాగర్ లోని దారులను పర్యాటకులతో కిక్కిరిసిపోయాయి. పంప్ హౌస్ వద్ద పర్యాటకుల సంఖ్య ఎక్కువ కావడంతో పోలీసులు వారిని పంపించేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు

## మంత్రి ఉత్తమ్ ను అడ్డుకున్నబాల్నేపల్లి చిట్యాల గ్రామస్థులు

నల్గొండ, పెన్ పవర్ ఆగస్టు 12: నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం చిట్యాల వద్ద ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని బాల్నేపల్లి చిట్యాల గ్రామస్తులు అడ్డుకున్నారు. టైల్ పాండ్ ప్రాజెక్టు నిర్వాసితుల కింద తమకు ఇల్లు నష్టపోయిన పరిహారం తదితర సమస్యలు నెరవేర్చకపోవడంతో అడ్డగించారు. తాగునీరు అందించడం లేదని ఇళ్లల్లోకి పాములు తేళ్లు వస్తున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేసారు.

# దూసుకెళ్తున్న హైడ్రా...




**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 12:** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్, అస్సెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ.. సింపుల్‌గా హైడ్రా.. హైదరాబాద్ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది ఈ ఏజెన్సీని.. ఇప్పుడీ హైడ్రా రంగంలోకి దిగింది. అక్రమార్కుల గుండెల్లో బుల్డోజర్లను పరుగులెత్తిస్తోంది. ఆక్రమణ అని కన్ఫామ్ అయితే చాలు.. సీన్‌లోకి ఎంట్రీ ఇస్తోంది. ఆక్రమణలను మీరు కూలుస్తారా? మమ్మల్ని కూల్చమంటారా? అని వార్నింగ్ ఇస్తోంది.తెలంగాణ రాష్ట్ర ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా? దూసుకెళ్తోంది. హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన ప్రాంతాల్లో కొరడా ఝుళిపిస్తోంది. చెరువులు, కబ్జా స్థలాల్లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ ఆక్రమణదారుల గుండెల్లో నిద్రపోతోంది. ఫిర్యాదులు అందిన వెంటనే స్పందిస్తూ చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చురుకుగా వ్యవహరిస్తూ ఫుల్ స్పీడుమీదున్నారు.ఇక రాజేంద్రనగర్ పరిధి శివరాంపల్లిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసింది హైడ్రా. చెరువును ఆక్రమించిన కబ్జాదారులు ఏకంగా ప్లాట్లు వేసి చేపట్టిన నిర్మాణాలను నేలమట్టం చేసింది. మొత్తం 5 బిల్డింగులతో పాటు ఓ 25 కాంపౌండ్ వాల్స్‌ను జేసీబీ సాయంతో హైడ్రా కూల్చేసింది. అక్రమ నిర్మాణాల తొలగింపును ఎవరు అడ్డుకోకుండా పోలీసుల భారీగా బందోబస్తు నడుమ ఈ కూల్చివేతలు జరిగాయి.అక్రమ కట్టడాలు రాజకీయ నాయకులకు చెందినవైనా సరే? ఏమాత్రం వెనక్కి తగ్గట్లేదు హైడ్రా. బిల్డింగులను కూల్చివేస్తుంటే అడ్డుకోవడానికి వచ్చిన బహదూర్‌పుర ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్‌ను సైతం అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు స్థానిక కార్పొరేటర్‌తో పాటు పలువురుని అదుపులోకి తీసుకుని మరీ? కూల్చివేతలను కంటిన్యూ చేశారు అధికారులు.అంతకుముందు చందానగర్, కుత్బుల్లాపూర్‌లోని అక్రమ కట్టడాలను సైతం ఇలానే కూల్చేశారు. చెరువులు, కబ్జా భూములపై నిర్మాణాలు జరిపారన్న కంప్లైంట్ వస్తే చాలు? వెంటనే అక్కడ వాలిపోతున్నారు హైడ్రా అధికారులు. పెద్ద చిన్నా ఏం లేదు?అక్రమ నిర్మాణాలు చేస్తే అందరూ ఒకటేనన్న ప్రభుత్వ ఆదేశాలతో మాంచి దూకుడు మీదున్నారు.హైడ్రా డిపార్ట్‌మెంట్ మార్షల్స్.. ఆఫీఈ బృందాలు.. ఎక్స్‌కవేటర్లు.. పోలీసులు.. అవసరమైతే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేరుగా అక్కడికి వెళు తున్నారు. ఫిర్యాదు రాగానే.. ముందుగా స్థానిక అధికారులు పరిశీలిస్తున్నారు. ఆ తర్వాత రెవెన్యూ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్స్ వద్ద ఉన్న మ్యాపులు, సాటిలైట్ పిక్స్‌తో కంపేర్ చేసుకుంటున్నారు. ఒక్కసారి అక్రమ కట్టడమని తేలిందా.. దాని పని ఖతం.. నిజానికి గతంలో నోటీసులతోనే వ్యవహారం నిలిచిపోయేది. కానీ ఇప్పుడలా కాదు.. గంటల్లోనే వ్యవహారం ముగిసిపోతుంది.ప్రభుత్వ విభాగాలన్ని ఏకతాటిపైకి రావడంతో.. అన్ని పనులు చకాచకా జరిగిపోతున్నాయి. దీంతో కబ్జాదారుల వెన్నులో వణుకు పుడుతోంది. చెరువులు, నాలాలు, మూసీ పరివాహక ప్రాంతాల్లో,, ప్రభుత్వ స్థలాల్లో వేసిన లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారి పరిస్థితి ఇప్పుడు ఆందోళనకరమే అని చెప్పాలి.నిజానికి హైడ్రా అనే దానిని చాలా మంచి ఆశయంతో తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది ఓ స్వతంత్ర వ్యవస్థ. జీహెచ్ఎంసీ పరిధితో పాటు శివారులోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీలన్ని దీని కిందకు వస్తాయి. ఈ పరిధిలో ఎలాంటి విపత్తు జరిగినా రక్షణ చర్యలు చేపట్టే బాధ్యత హైడ్రాకు ఉంటుంది. అది ఎలాంటి ప్రమాదమైనా కావొచ్చు. వాహన ప్రమాదాలను మొదలు పెడితే.. అగ్ని కావొచ్చు, వరదలు కావొచ్చు.. ఇలా ప్రమాదమేదైనా హైడ్రా రంగంలోకి దిగుతుంది. ఎట్ ది సేమ్ టైమ్.. అలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా హైడ్రాదే.. దీనికి కావాల్సిన నిర్ణయాలు తీసుకునే హక్కు కూడా ఉంది హైడ్రాకు.. అందుకే అలాంటి ప్రమాదాలు, నష్టాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది.అక్రమ కట్టడాల యజమానులకు ఇప్పటికే ఓ అల్టిమేటమ్ జారీ చేసింది. మీరు కట్టినవాటిని మీరే కూల్చేయండి. లేదంటే తాము వచ్చి కూల్చేస్తామని వార్నింగ్ ఇచ్చింది. ఇందులో ఎలాంటి రాజకీయాలకు తావు లేదంటుంది. నాకు వాళ్ల తెలుసు..

వీళ్లు తెలుసు అని చెప్పి తప్పించుకునే చాన్స్ కూడా లేదు. తప్పు చేస్తే అనుభవించక తప్పదంటోంది. అయితే హైడ్రా మెయిన్ ఫోకస్ చెరువుల ఆక్రమణలపైనే ఉంది. భారీ వర్షాలు కురిసే టైమ్‌లో వర్షం కురిసే టైమ్‌లో నీరు చెరువులకే చేరుకోవాలి. కానీ ఈ చెరువుల ఆక్రమణల కారణంగా వరద నీరు రోడ్డుపైనే నిలిచిపోతుంది. లోతట్టు ప్రాంతాలన్ని ముంపులో ఉండిపోతున్నాయి. అందుకే ముందు కబ్జా కోరల నుంచి మొదట చెరువులను విడిపించాలని డిసైడ్ అయ్యారు.దీనికి ప్రభుత్వం కూడా ఫుల్ పవర్స్ ఇవ్వడంతో ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు.

# హైదరాబాద్ మరో ఐకానిక్ ప్రాజెక్టు

## న్యూయార్క్ సెంట్రల్ పార్క్ రాజీవ్ పార్క్



**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 12:** ప్రపంచ సందర్శక నగరాల్లో హైదరాబాద్ ఒకటి. నగరంలో ఇప్పటికే అనేక పర్యాటక స్థలాలు ఉన్నాయి. కుతుబ్‌షాహీల ఠీవికి అద్దం పట్టే చార్మినార్, గోల్కొండ కోట సహా, హుస్సేన్ సాగర్, అతి ఎత్తైన అంబేడ్కర్ విగ్రహం ఇలా చెప్పుకుంటూపోతే.. చాలా సందర్శన స్థలాలు ఉన్నాయి. కాగా, నగర అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్ పెట్టిన రేవంత్ ప్రభుత్వం నగరంలో మరో ఐకానిక్ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమైంది.అమెరికాలోని న్యూయార్క్ సెంట్రల్ పార్క్ తరహాలో హైదరాబాద్‌లో రాజీవ్ పార్క్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకు అనువైన ప్రాంతం, స్థలం కోసం అధికారులు ఇప్పటికే కసరత్తులు మొదలుపెట్టారు. ఈ పార్క్‌ను 4100 ఎకరాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పార్క్ చుట్టూ బిలియనీర్లు, ప్రముఖులు, కార్పొరేట్ ఆఫీస్‌లు ఉండేలా డిజైన్ చేస్తున్నారు.యూఎస్‌లోని న్యూయార్క్ నగరం మాన్‌హట్టన్‌లో 843 ఎకరాల్లో సెంట్రల్ పార్క్ ఉంది. అమెరికాలో తొలి ల్యాండ్‌స్కేప్ పార్క్ ఇదే కావటం విశేషం. 2016 అంచనాల ప్రకారం ఏటా సుమారు 4.2 కోట్ల మంది పర్యాటకులు ఈ పార్క్‌ను సందర్శిస్తున్నట్లు తెలిసింది. ఇందులో సినిమా షూటింగ్ స్పాట్లు, ఫారెస్ట్, థియేటర్, కిడ్స్ ప్లే ఏరియా, ఫుడ్ జోన్స్, జూ వంటి వినోద కేంద్రాలు ఉన్నాయి. వాక్‌వేలు, సైక్లింగ్, క్రీడా సౌకర్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రత్యేక డయాస్‌లను ఏర్పాటు చేశారు.ఇదే తరహాలో హైదరాబాద్ నగరంలోనూ పార్క్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. రాజీవ్ పార్క్ పేరుతో.. ఈ ప్రాజెక్టును చేపట్టగా.. అల్ట్రా లగ్జరీ ప్రముఖుల నివాస, బిలియనీర్లు, వాణిజ్య సముదాయాల కోసం 4,100 ఎకరాలను డెవలప్ చేయాలని సీఎం రేవంత్ డిసైడ్ అయ్యారు. ఈ భవనాల్లో విశాలమైన లాంజ్‌లు, ఇంట్లోనే జిమ్, సెలూన్, స్పా, కట్టుదిట్టమైన భద్రత, ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్స్, ప్రైవేట్ ఔట్‌డోర్ స్పేస్ వంటి అంతర్జాతీయ స్థాయి ఆధునిక వసతులుంటాయిని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కి అందుబాటులోకి వస్తే.. ప్రపచంలోనే ఆకర్షణీయ నగరాల్లో ఒకటిగా హైదరబాద్ నిలవనుంది

**ఓఆర్ ఆర్ లో 12 ప్రాంతాల్లో రేడియల్ రోడ్లు**

తెలంగాణకు సూపర్ గేమ్ ఛేంజర్‌గా రీజినల్ రింగు రోడ్డు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు సుమారు 40 కి.మీ దూరం నుంచి ఈ రహదారిని నిర్మిస్తున్నారు. అయితే హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు, ఆర్ఆర్ఆర్ మధ్య 2,300 నుంచి 2,400 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి రేవంత్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ రహదారులను అనుసంధానం చేసేందుకు రహదారి ప్రణాళిక అవసరమని ప్రభుత్వం సూచించింది. దీంతో రహదారులు, భవనాల శాఖ ఇప్పటికే కసరత్తు మె?దలు పెట్టింది.ప్రస్తుతం ఔటర్ రింగు రోడ్డుకు, ఆర్ఆర్ఆర్ మధ్య సుమారు 70 వేల ఎకరాల వరకు భూమి ఉంటుందని రేవంత్ సర్కార్ అంచనా వేస్తోంది. ఈ భూమిని వివిధ క్లస్టర్లుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు వీలుగా అంతర్గతంగా రోడ్లను నిర్మించాల్సి ఉంది. ఆ ప్రాంతంలో రహదారులు, భవనాల శాఖ స్టేట్ రోడ్స్ విభాగానికి సుమారు 2 వేల కిలోమీటర్లు, జాతీయ రహదారులు 4 వందల కిలోమీటర్ల వరకు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వాటిని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంపై ప్రస్తుతం కసరత్తు చేస్తున్నారు.ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌కు అనుసంధానంగా మె?త్తం 12 ప్రాంతాల్లో రేడియల్ రోడ్లు డెవలప్ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇదివరకే ప్రకటించారు. అయితే ఆ రహదారులు ఎటు నుంచి ఎటు నిర్మించాలి ? ఎంత వెడల్పు ఉండాలి ? నిర్మాణ వ్యయం అవుతుంది ? తదితర అంశాలపై ప్రస్తుతం అధికారులు కసరత్తు చేస్తున్నారు. వచ్చే రెండు నెలల్లో ఆ కసరత్తు కొలిక్కి వస్తుందని అధికారులు చెబుతున్నారు. కాగా, ఈ రహదారులు నిర్మించే ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి.ఇప్పటికే హైదరాబాద్ శివారు ముచ్చింతల్‌లో మరో నగరాన్ని నిర్మిస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు. హైదరాబాద్, సైబరాబాద్, సికింద్రాబాద్ నగరాలకు ధీటుగా ఈ నగరం ఉంటుందన్నారు. ఇప్పుడు ఆర్ఆర్ఆర్ నిర్మాణం పూర్తి చేసి.. రేడియల్ రోడ్లు నిర్మిస్తే సగం తెలంగాణ అభివృద్ధి చెందనుంది.

# నామినేటెడ్ పదవుల కోసం .. చివరి స్థాయి ప్రయత్నాలు



**నల్గొండ, పెన్ పవర్ ఆగస్టు 12:** పదేళ్ళ తర్వాత కాంగ్రెస్ అధికారాంలోకి వచ్చింది. దాంతో కాంగ్రెస్ నేతలంతా తెగ ఖుషీ అవుతున్నారు. కష్టకాలంలో పార్టీతోనే ఉండి కష్టపడిన నేతలు పార్టీ పదవులతోపాటు, నామినేటెడ్ పదవులపై అశలు పెట్టుకున్నారు. మొదటి విడతలో 37 పోస్టులు భర్తీ అయ్యాయి. ఇక రెండో విడత కార్పొరేషన్ పదవుల పంపకానికి రంగం సిద్ధమైంది. ఈసారి కీలకమైన కార్పొరేషన్ పదవుల భర్తీతో పాటు.. ప్రభుత్వం కొత్తగా రైతు, విద్య కమిషన్లు ఏర్పాటు చేయనుంది. వాటితో పాటు బిసీ కమిాషన్ భర్తీకి ఇప్పటికే కసరత్తు మొదలైంది. ఆ క్రమంలో ఆశావహులు ఎవరి స్థాయిలో వారు లాబీయింగ్ మొదలుపెట్టారు.రాష్ట్ర సర్కార్ ఇప్పటికే పలువురు కాంగ్రెస్ నేతలకు నామినేటెడ్ పదవులు కట్టబెట్టింది. మొదటి విడత కింద 37 కార్పొరేషన్‌లకు ఛైర్మన్‌లను నియమించింది. అందులో భాగంగా మహిళా, ఫైనాన్స్ కమిషన్‌లకు చైర్మన్లను, మెంబర్లను కూడా వేసింది. ఇక జిల్లా స్థాయిలో మార్కెట్ కమిటీలను ఇతర పదవులను పార్టీ నేతలకు కట్టబెట్టింది. రెండో విడత కింద మరికొన్ని పదవులను హస్తం పార్టీ నేతలకు వరించనున్నాయి.రెండో విడత కింద భర్తీ చేసే పదవులపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు కూడా పూర్తి చేసినట్లు గాంధీ భవన్ లో జోరుగా చర్చ జరుగుతోంది. మొదటి విడతలో చోటు దక్కని సామాజిక వర్గాలకు, నేతలకు ఈసారి బెర్త్ పక్కా అనే టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. ఈసారి చాలా కీలకమైన కార్పొరేషన్ పదవులు భర్తీ కానున్నట్లు పార్టీ నేతలు అంటున్నారు. అందులో ఆర్టీసీ కార్పొరేషన్, సివిల్ సప్లై కార్పొరేషన్, మూసీ కార్పొరేషన్, హెచ్ఎండిఏ, రెడ్కో, మెడికల్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్, హాకా, రైతు కమిషన్, విద్యా కమిషన్, స్టేట్ కౌన్సిల్ చైర్మన్, యాదవ, కూర్మ కార్పొరేషన్, చేనేత కార్పొరేషన్, షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సెట్విన్ చైర్మన్, స్కిల్ డేవలప్‌మెంట్ కార్పొరేషన్‌లతో పాటు మరికొన్ని పదవులు భర్తీ అవుతాయంటున్నారు.రెండో విడతలో భర్తీ చేసే నామినేటెడ్ పదవులను దక్కించుకోడానికి ఇప్పటికే వందలాది మంది నేతలు పార్టీ ముఖ్యనేతల దగ్గర లాబీయింగ్ చేసుకుంటున్నారు. ఐతే ఇప్పటికే సీఎం కసరత్తు చేసిన జాబితాలో రైతు కమిషన్ చైర్మన్ గా సీనియర్ నేత, జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, విద్య కమిషన్ చైర్మన్ గా రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి పేర్లు దాదాపు ఖరారైనట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇక ఈ రెండు కమిషన్‌లలో చెరో నలుగురు చొప్పున 8 మందిని మెంబర్లుగా నియమించనున్నారంట. ఇప్పటికే వారి పేర్లు కూడా ఖరారయ్యాయని సీఎం విదేశీ పర్యటనకు ముగిసిన తర్వాత ప్రకటిస్తారంటున్నారు.ఇక ప్రస్తుతం వున్న బీసీ కమిషన్ చైర్మన్, సభ్యుల పదవీకాలం వచ్చే నెలతో ముగియనుంది. ఐతే వారిని కొనసాగించకుండా కొత్త వారికి అవకాశం ఇస్తారంటున్నారు. అందులో భాగంగానే బీసీ కమిషన్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నేత నిరంజన్ పేరు పరిశీలిస్తున్నారంట. మరో ముగ్గురిని సభ్యులుగా నియమించనున్నారు. అలాగే సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్ కమిషన్ లను కూడా భర్తీ చేయాలనీ చూస్తుంది సర్కార్. ఇప్పటికే ఈ రెండిటికి దరఖాస్తులను కూడా స్వీకరించింది. ఈనెలలోనే వీటిని భర్తీ చేస్తానంటున్నారు.రెండో ద

విడతలో కార్పొరేషన్ పదవులతో పాటు వివిధ కమిషన్ లకు చైర్మన్ లను మెంబర్లను వేయడానికి సర్కార్ ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తుంది. ఐతే ఈ సారి భర్తీ చేసే పదవులకు పార్టీ నేతలతోపాటు పార్టీ మారి కాంగ్రెస్ లో జయిన్ అయిన ఎమ్మెల్యేలు, పార్టీ సినియర్ నేతలు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్ట్ లు పోటీ పడ్తున్నారు. రెండో జాబితాలోఎంతమందికి ఛాన్స్ ఉంటుందోనని అందరు ఆసక్తిగా చూస్తున్నారు. ఏదేమైనా సిఎం విదేశి పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు రాగానే రెండో జాబితా పక్కా అంటున్నారు సీనియర్ నేతలు

# నెక్ట్స్ లిస్ట్ లో అనిల్....



**అదిలాబాద్, పెన్ పవర్ ఆగస్టు 12:** కారు దిగేస్తున్న ఎమ్మెల్యేల సరసన చేరేందుకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తహతహ లాడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో బోథ్ నుంచి బీఆర్ఎస్ తరఫున గెలిచిన అనిల్ జాదవ్?. అధికార పార్టీ నేతలతో పోటీపడుతూ? ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిలో పడటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన గోడ దూకేందుకు సిద్ధంగా ఉన్నారని.. గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నా? తాజా ఎపిసోడ్‌తో ఆ ప్రచారం నిజమని నమ్మాల్సి వస్తోందంటున్నారు పరిశీలకులు. రెండు రోజుల క్రితం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వ్యవహరించిన తీరుతో కాంగ్రెస్‌లో చేరనున్న ఎమ్మెల్యేల్లో నెక్ట్స్ అనిల్ జాదవ్ ఉన్నారనే ప్రచారం ఊపందుకుంది.డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క? గత బుధవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పరిధిలోని పిప్రి గామంలో పర్యటించారు. సరిగ్గా ఏడాదిన్నర క్రితం అంటే గతేడాది మార్చి 16న ఇదే గ్రామం నుంచి పీపుల్స్ మార్చ్ పాదయాత్రను ప్రారంభించారు భట్టి. సీఎల్పీ నేత హోదాలో నాడు పాదయాత్ర చేసిన భట్టి?. తమ పార్టీ అధికారంలోకి వస్తే పిప్రి గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీలను అమలు చేయడంలో భాగంగా గత బుధవారం పిప్రిలో పర్యటించారు భట్టి. ఐతే ఈ సభలో కాంగ్రెస్ నేతలతో పోటీపడుతూ మరీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్?. ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకునేలా మాట్లాడిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇదే ఇప్పుడు అనేక ఊహాగానాలకు తెరలేపింది.ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన డిప్యూటీ సీఎం భట్టి సభకు ఆదిలాబాద్ జిల్లాలోని నలుగురు ఎమ్మెల్యేలకు ఆహ్వానం పంపారు. వీరిలో ఇద్దరు బీఆర్ఎస్, ఒకరు బీజేపీ ఎమ్మెల్యే ఉండగా, మిగిలిన ఎమ్మెల్యే కాంగ్రెస్‌కు చెందిన వారు. ఐతే బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హెలిపాడ్ వద్దే భట్టిని కలిసి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అసలు అటువైపే చూడలేదు. ఇక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎడ్మ బొజ్జు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ ఇద్దరిలో అనిల్ జాదవ్ హాజరే చర్చకు దారితీసింది. డిప్యూటీ సీఎం సభకు భారీ అనుచరగణంతో కలిసి వచ్చిన అనిల్ జాదవ్? డిప్యూటీ సీఎం ఆశీస్సులు ఉండాలనే స్థాయిలో పెర్ఫార్మెన్స్ చేయడమే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌కు తెరలేపింది.డిప్యూటీ సీఎం భట్టి సభలో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పీచ్ చూసి అంతా ఆశ్చర్యపోయారు.

విపక్షానికి చెందిన ఎమ్మెల్యే డిప్యూటీ సిఎం భట్టిని తెగ పొగిడేయడం వెనుక రీజనేంటి? అనేది తెలుసుకోలేక స్థానిక బీఆర్ఎస్ నేతలతోపాటు కాంగ్రెస్ నేతలు జుట్టు పీక్కుంటున్నారు. కాంగ్రెస్ నేతలు సైతం ఆశ్చర్యపోయేలా అనిల్ జాదవ్ పొగడ్తలున్నాయంటున్నారు. తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని కాసేపు మరచిపోయిన అనిల్ జాదవ్? తనలో ఇంకా కాంగ్రెస్ రక్తమే ప్రవహిస్తోందని సంకేతాలిచ్చారా? అనే చర్చ జరుగుతోంది. ఒకనానొక దశలో మన ప్రభుత్వం అంటూ అనిల్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి.వాస్తవానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు కాంగ్రెస్ పార్టీతో పాటు.. ఆ పార్టీలోని కొందరు నేతలతో విడదీయరాని అనుబంధం ఉంది. 2004లో తెలంగాణ ఉద్యమ సమయంలో టి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిల్ జాదవ్ పనిచేశారు. అనంతరం టీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. 2009, 2014 ఎన్నికల్లో బోథ్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూశారు. 2018లో కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయారు. ఎన్నికల అనంతరం 2019లో మళ్లీ టీ.ఆర్.ఎస్ గూటికి చేరి నేరడిగొండ జడ్పీటీసీగా విజయం సాధించారు. ఇక ఇటీవల జరిగిన ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు అనిల్ జాదవ్.అయితే ఎన్నికల అనంతరం రాష్ట్రంలో పరిణామాలు మారిపోతుండటంతో ఒక్కొక్కరుగా బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో పాటు ఆసిఫాబాద్ నుండి గెలుపొందిన ఎమ్మెల్యే కోవ లక్ష్మీ కూడా పార్టీ మారుతారని జోరుగా ప్రచారం జరిగింది. ఇప్పుడు అనిల్ జాదవ్ వ్యవహారశైలిని చూస్తే నెక్ట్స్ లిస్టులో ఉన్నది ఆయనే అన్న ప్రచారానికి బలం చేకూరుతోందంటున్నారు.

# డ్రగ్స్ మత్తులో జోగుతున్న యువత?



**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 12:** రాష్ట్రంలో మాదక ద్రవ్యాలను కట్టడి చేసేందుకు పోలీసులు ఎంత నిఘా పెట్టి.. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ఏదో ఓ చోట ఇంకా వాటి మాట వినిపిస్తూనే ఉంది. కొంతమంది అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చెడు వ్యసనాలకు వినియోగిస్తున్నారు. డార్క్వెబ్ ద్వారా డ్రగ్స్ను ఆర్డర్ చేసి డెలివరీ తీసుకుంటున్న ఖమ్మం జిల్లాకు చెందిన ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ను రెడ్ హ్యాండెడ్ గా తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఖమ్మంలో డ్రగ్స్ ఆనవాళ్లు కలకలం రేపుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా మొట్ట మొదటి సారిగా ఖమ్మంలో హెరాయిన్ పట్టుబడింది. ఓ టెకీ అసోం నుంచి దీన్ని స్పీడ్ పోస్ట్ లో తెప్పించుకోవడం గుబులు రేపుతోంది. అయితే అతను ఒక సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. హెరాయిన్ కు అలవాటు పడిన ఆ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ తరచుగా డ్రగ్స్ తెప్పించునేవాడన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఖమ్మం నగరం రోటరీ నగర్ రెండో లైన్ లో నివాసం ఉంటున్న ఆ టెకీ తాజాగా అసోం నుంచి స్పీడ్ పోస్ట్ లో తెప్పించుకున్న హెరాయిన్ పోలీసులకు దొరికింది. ఖమ్మం టూ టౌన్ పోలీసులు ఆ ఉద్యోగిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా డ్రగ్స్ కు బానిసగా మారిన ఆ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ నిత్యం వాటితోనే సహ జీవనం చేసేవాడని స్పష్టంగా తెలుస్తోంది. అసోం నుంచి ఖమ్మం నగరానికి డ్రగ్స్ డెలివరీ అవుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు డార్క్ వెబ్ ఆపరేషన్ ద్వారా స్పీడ్ పోస్ట్ లో వచ్చిన హెరాయిన్ ను రెడ్ హ్యాండెడ్ గా స్వాధీనం చేసుకున్నారు.

డార్క్ వెబ్ ద్వారా డ్రగ్స్ కోసం ఆర్డర్ చేస్తున్నాడనే సందేహం కలిగి అతడి కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. జులై 31న డార్క్ వెబ్ ద్వారా రాష్ట్రానికి డ్రగ్స్ వస్తున్నట్లు పక్కా సమాచారంతో అతనిపై దృష్టిపెట్టారు. అసోం నుంచి స్పీడ్ పోస్టులో ఖమ్మం జిల్లాకు మాదక ద్రవ్యాలు వస్తున్నట్లుగా సమాచారం తెలుసుకున్నారు. ఈ నెల 8వ తేదీన డ్రగ్స్ డెలివరీ చేస్తున్న క్రమంలో టీజీ న్యాబ్, ఖమ్మం పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడి చేసి మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. న్యూస్ పేపర్లో డ్రగ్స్ చుట్టి ప్లాస్టర్ అంటించి డెలివరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ కొనుగోలు చేసిన సమయంలో క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు జరిపినట్లు టీజీ న్యాబ్ పోలీసులు గుర్తించారు.

అనంతరం అతడిని అరెస్ట్ చేసి, తన తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.ప్రధానంగా యువతే లక్ష్యంగా డ్రగ్స్ వ్యాపారులు అంచెలంచెలుగా తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. డ్రగ్స్ విషయానికి వస్తే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మీదుగా పెద్ద ఎత్తున గంజాయి తరలింపు సర్వసాధారణంగా మారింది. ఛత్తీస్‌గఢ్ తో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి జిల్లా మీదుగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్న సందర్భాలు అనేకం. ఏకంగా ఆర్టీసీ బస్సులో ఇద్దరు మహిళలు చాక్లెట్ల రూపంలో గంజాయి తీసుకెళ్తుండగా పట్టుబడ్డారు. అయితే జిల్లాలో కొంత మంది యువత మద్యపానం, ధూమపానంతో పాటు గంజాయి, హెరాయిన్ వంటి డ్రగ్స్‌కు బానిసలైనట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఇంజినీరింగ్ , మెడికల్ కాలేజీల విద్యార్థులు, మరికొందరు సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు ఈ వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారనే ప్రచారం సాగుతోంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించింది. పోలీసులకు పగ్గాలు అప్పగించి డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టింది. అయినా కూడా ఎక్కడో ఒక చోట డ్రగ్స్ జాడలు బయటకు వస్తుండటం విస్మయం కలిగిస్తోంది

## మాజీ భర్త ఇంటి ముందు ధర్నా



**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 12:** తన కూతురి కోసం మాజీ భర్త ఇంటి ముందు ఆందోళన చేపట్టింది ఓ తల్లి. ఓయూ పీఎస్ పరిధి హబ్సిగూడ రవీంద్ర నగర్ లో ఈ ఘటన చోటు చేసుకుంది.పావని, నవీన్ రెడ్డి లకు గత 7 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పెళ్లయిన సంవత్సరం తర్వాత భార్య భర్తలు విడిపోయారు. పావని తన తల్లి దగ్గర ఉంటోంది. భార్య భర్త లకు కోర్టులో కేసు నడుస్తుంది. ఈ నేపథ్యంలో కూతురు ఒకరోజు తన వద్ద ఉంచుకుంటాను అని చెప్పి తన వద్దే ఉంచుకున్నాడు తండ్రి. వారం గడుస్తున్నా తన కూతురిని తనకు ఇవ్వక పోవడం తో భార్య, భర్త ఇంటి ముందు బంధువులతో కలిసి ఆందోళన చేపట్టింది. ఈ ఇన్ని రోజులుగా తనే వద్ద ఉన్న 5 సంవత్సరాల చిన్నారి నీ ఒక్క రోజు తన వడా ఉంటుందని చెప్పిన భర్త పాపను అప్పింగించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. పాప పేరు మీద 4 ఎకరాల భూమి కోసం భర్త ఇలా చేస్తున్నాడని భార్య ఆరోపించింది. కోర్టు తీర్పు ప్రకారం బిడ్డ తన వద్దే ఉండాలని, కానీ నా కూతుర్ని నాకు దూరం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా తన కూతురిని అప్పగించాలని వేడుకుంటుంది

# మీ అమ్మాయి మాదకద్రవ్యాలు అమ్మతూ మాకు దొరికింది

### తెరపైకి మరో సైబర్ క్రైమ్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 12:** టెక్నాలజీ మనిషి జీవితాన్ని ఎంత సుఖవంతం చేసిందో.. అదే స్థాయిలో సమస్యలు తెచ్చిపెడుతోంది. పెరిగిన ఈ పరిజ్ఞానం ద్వారా సుఖవంతమైన జీవితాన్ని అనుభవించడం మాటేమిటో గాని.. దీని ఆధారంగా అడ్డగోలుగా సంపాదిస్తూ.. జనాలను కేటుగాళ్లు నిండా ముంచుతున్నారు. ఇందుకోసం కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. పోలీసులు ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. పలు విధానాలలో మోసాలు చేస్తూ డబ్బులు లాగుతున్నారు.. "మత్తు పదార్థాలు అమ్మతో మీ అమ్మాయి దొరికిందని.. ఆమెపై కేసు లాంటివి నమోదు చేయకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలని.. మీ కూతుర్ని కిడ్నాప్ చేశామని.. వదిలిపెట్టాలంటే డబ్బు ఇవ్వాల్సిందేనని" ఇలా రకరకాలుగా మాట్లాడుతూ.. జనాలను బురిడీ కొట్టిస్తున్నారు..నిర్మల్ జిల్లాలోని బైంసా మండలం ఇలెగం గ్రామానికి చెందిన కాంబ్లే వెంకటేష్ అనే వ్యక్తికి ఫోన్ నెంబర్ నుంచి కాల్ వచ్చింది. ఆ సమయంలో అతడు ఫోన్ ఎత్తలేదు. ఎందుకైనా మంచిదనుకొని ట్రూ కాలర్లో చెక్ చేశాడు. అందులో పోలీస్ అధికారి పేరు డిస్ ప్లే అయింది. దానికి బ్లూ టిక్ కూడా ఉంది. ఎందుకైనా మంచి దాని కాల్ బ్యాక్ చేశాడు.. అతడు ఫోన్ చేయడమే ఆలస్యం.. ఎత్తిన వ్యక్తి.."మీ కూతురు పేరు శృతి.. మాదకద్రవ్యాలు అమ్ముతుంటే హైదరాబాదులో పట్టుకున్నాం. నిమిషాల్లోనే ఇక్కడికి రావాలి. ఆమెను ఈ కేసుల నుంచి బయట పడేయాలంటే నగదు ఫోన్ పే చేయాలని" సూచించాడు. ఆ కాల్ తో ఒకసారిగా వెంకటేష్ భయపడ్డాడు. ఆ తర్వాత కాస్త తెలివిగా ఆలోచించి.. తన కూతురు చదువుతున్న గురుకుల పాఠశాలకు ఫోన్ చేశాడు. ఆ పాప స్కూల్లో ఉందని ప్రిన్సిపాల్ తెలిపాడు. దీంతో వెంకటేష్ ఒకసారిగా ఊపిరి పీల్చుకున్నాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు.హైదరాబాదులోని ఓ 80 సంవత్సరాల వృద్ధురాలికి ఫోన్ వచ్చింది. ఆమె ఫోన్ ఎత్తగానే.. అవతలి వ్యక్తులు బెదిరింపులు మొదలుపెట్టారు.




"మాదకద్రవ్యాలు మీ ఫోన్ నెంబర్ ద్వారా పార్సిల్ అవుతున్నాయని మాకు సమాచారం అందింది. మావద్ద ఆధారాలు కూడా ఉన్నాయి.. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి మాదకద్రవ్యాలు రవాణా అవుతున్నాయి. మీ మీద కేసు నమోదు చేసేందుకు మేము ప్రయత్నిస్తున్నాం. మీ దగ్గర ఉన్న నగదు కూడా రీ వెరిఫికేషన్ కోసం మాకు పంపించాలి. ఈ ఫోన్ కాల్ మేము పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి చేస్తున్నామని" అవతలి వ్యక్తులు చెప్పారు. ఇది నిజమే అనుకొని భావించిన ఆ వృద్ధురాలు.. తన వద్ద ఉన్న నగదును ఆ ఫోన్లో మాట్లాడిన వ్యక్తులు చెప్పిన నంబర్ కు పంపించింది. ఆ తర్వాత ఆ నెంబర్ కి ఫోన్ చేస్తే వారు ఎత్తలేదు. దీంతో మోసపోయానని భావించి.. ఆ విషయాన్ని తన కుమారుడికి చెప్పింది. వెంటనే అతను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.వచ్చిన ఈ ఫిర్యాదుల ఆధారంగా సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తులో వేగం పెంచారు. వచ్చిన ఫోన్ కాల్స్, ఖాతా నంబర్లు, లొకేషన్ ఆధారంగా విచారణ సాగిస్తున్నారు. అయితే ఇతర ఫోన్ కాల్స్ ను ఎత్తొద్దని పోలీసులు చెబుతున్నారు.